క్లుప్తంగా

ప్రజలను నిలువు దోపిడీ చేసిన బీజేపీ



డిచ్‌పల్లి: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బీజేపీ, ఎన్‌డీఏలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మోదీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారన్నారు. ఇప్పుడు మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు.నాయకులు వెంకన్న, సాయగౌడ్, మురళి, సాయిబాబా, కిషన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హెన్రీ డునాంట్‌కు నివాళి

నిజామాబాద్‌నాగారం: రెడ్‌క్రాస్ సహ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త హెన్రీ డునాంట్‌కు సంస్థ సభ్యులు ఘన నివాళి అర్పించారు. నగరంలోని రెడ్‌క్రాస్ భవనంలో బుధవారం ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం, హెన్రీ డునాంట్ జన్మదినం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి పద్మావతి హాజరై, డునాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జిల్లా రెడ్‌క్రాస్ గణనీయమైన సేవలను అందిస్తూ రాష్ట్రస్థాయిలోనే బంగారు పతకాలు అందుకొని ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం బాల్‌భవన్‌లో మంగళవారం చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఇందూర్ మదర్‌హుడ్ ఆస్పత్రి సౌజన్యంతో ప్రచురించబడిన 'వడ దెబ్బ నివారణ, జాగ్రత్తలు' కరపత్రాలు విడుదల చేశారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ బస్సా ఆంజనేయులు, తోటరాజశేఖర్, పురుషోత్తంరెడ్డి, సంస్థ ప్రతినిధులు కరిపే రవీందర్, అరుణ్‌బాబు, నీలి రాంచందర్, శ్రీశైలం, రవీందర్, బాబా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అశ్వక్ అహ్మద్, పోచయ్య, రామకృష్ణ, ప్రభాకర్, సుమిత పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



సిరికొండ: మండల కేంద్రంతోపాటు చీమన్‌పల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎన్నికల పరిశీలకుడు డీఎం నింజే బుధవారం పరిశీలించారు. కేంద్రాల్లో సౌకర్యాలను తనిఖీ చేశారు. పోలింగ్ రోజున ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపుకోసం కృషి చేయాలి



నిజామాబాద్‌అర్బన్/ఖలీల్‌వాడి: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం కృషిచేయాలని బీఆర్‌ఎస్ లీగల్ సెల్‌కు మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని సెల్ జిల్లా అధ్యక్షుడు దాదన్నగారి మధుసూదన్ రావు తెలిపారు. పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర గొంతుక వినిపించడానికి బీఆర్‌ఎస్సే ప్రత్యామ్నాయమని కేసీఆర్ వివరించినట్లు మధుసూదన్ తెలిపారు.

రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



డిచ్‌పల్లి: ఆర్‌ఎంపీ- పీఎంపీ సీపీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా కట్టా అశోక్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈసందర్భంగా బుధవారం పద్మశాలి సంఘం సభ్యులు, బ్రహ్మ విద్యాశ్రమం పీఠాధిపతి నిర్మలానంద స్వామి బుధవారం ఆయనను సన్మానించారు. హరికిషన్, లక్ష్మీనర్సయ్య, శ్రావణ్, మామిడాల రాములు తదితరులు పాల్గొన్నారు.

మూడు సెల్‌ఫోన్ల అందజేత

ఖలీల్‌వాడి: నగరంలో గతంలో పలువురు సెల్‌ఫోన్లను పోగొట్టుకోగా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో బుధవారం మూడోటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఈఐఆర్ ద్వారా మూడు సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

విలీన గ్రామాల్లో సమస్యల తిష్ట

- గుంతలమయంగా రోడ్లు
- అధ్వానంగా డ్రెయినేజీలు
- పట్టించుకోని అధికారులు



గుంతలమయంగా మారిన కేశాపూర్ గూపన్‌పల్లి బీటీ రోడ్డు



గూపన్‌పల్లిలో అధ్వానంగా మారిన పరిసరాలు



డ్రెయినేజీల వద్ద పేరుకుపోయిన వ్యర్థాలు

నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయి. గుంతలమయంగా మారిన రహదారులతోపాటు, డ్రెయినేజీలు అధ్వానంగా మారాయి. అలాగే పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.

ఇదీ పరిస్థితి..

రూరల్ మండలంలోని గూపన్‌పల్లి, ముబారక్, గంగాస్థాన్‌ఫేస్-1, ఫేస్-2, మారుతినగర్ ప్రాంతాలు నగర మున్సిపల్ పరిధిలోకి వచ్చాయి. అయినా ఆయా గ్రామాల్లో పరిస్థితి మాత్రం మారలేదు. గ్రామాల్లో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. రోడ్లు మొత్తం గుంతలమయం కావడంతో ప్రయాణికులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. సీసీ, బీటీ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపంతో పారిశుధ్యం పడకేసిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గూపన్‌పల్లి గ్రామంలో రోడ్లపైనే డ్రెయినేజీలు ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాల్లో డ్రెయినేజీలో వ్యర్థాలను తొలగించడం లేదు. మరికొన్ని గ్రామాల్లో వ్యర్థాలను తొలగించి, డ్రెయినేజీ పక్కనే పారవేస్తున్నారు. అలాగే గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడే ఉండిపోవడంతో పరిసరాలు దుర్గంధం వెదజల్లుతోంది. అలాగే గతంలో హరిత హారం పథకం కింది అధికారులు మొక్కలు నాటగా, ప్రస్తుతం వాటికి నీరందక ఎండిపోయాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించిన గ్రామాల్లో ప్రజలకు కావలసిన అవసరాలు తీర్చడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి విలీన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రెయినేజీలు శుభ్రం చేస్తలేరు..

మా గ్రామంలో డ్రెయినేజీలను శుభ్రం చేయడం లేదు. దీంతో దుర్గంధం వెదజల్లడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. అధికారులు గ్రామాలకు వస్తున్నారో లేదో తెలియడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి.

–గంగమణి, గూపన్‌పల్లి

అధికారులు స్పందించాలి..

గ్రామంలో పారిశుధ్యంపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. డ్రెయినేజీల్లో వ్యర్థాలను తొలగించి, పక్కనే వేస్తున్నారు. కానీ వెంటనే తీసుకవెళ్లకపోవడంతో మళ్లీ ఆ చెత్తంతా డ్రెయినేజీలోనే పడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో డ్రెయినేజీల్లో చెత్తను తొలగించి, సమస్యను పరిష్కరించాలి.

–గంగారెడ్డి, గూపన్‌పల్లి

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం




ఖలీల్‌వాడి/నిజామాబాద్‌రూరల్: నగరంలోని గాయత్రినగర్‌లో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత రాఘవేందర్ ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఆమె ప్రచారం చేశారు. ఎన్నికల్లో జీవన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కస్తూరి గంగరాజు, పోలా ఉష, శ్రీకాంత్, గంగాధర్, రమేశ్, కిషన్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్, రాజన్న, లక్ష్మన్, సాయిలు, ఉన్నారు.

ధర్పల్లి: మండలంలోని హొన్నాజీపేట్, గోవింద్‌పల్లి, దుబ్బాక గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నాయకులు భగవాన్‌రెడ్డి, బాల్ నర్సయ్య, అశోక్, గంగారెడ్డి పాల్గొన్నారు.



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ఎల్లమ్మకుంట, అమ్రాబాద్ తండాలో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి తరఫున కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలందరూ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ అనిత ప్రతాప్ సింగ్, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ గోర్కంటి లింగం, గంగాప్రసాద్, మోహన్‌రెడ్డి, రవి, డాన్ శ్రీను, తూర్పు రాజేష్, దేవిదాస్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కే మాదిగల మద్దతు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మాదిగలు బీజేపీని నమ్మే పరిస్థితి లేదని, కాంగ్రెస్ పార్టీకే సంపూర్ణ మద్దతు అని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గంధమాల నాగభూషణం మాదిగ పేర్కొన్నారు. నిజామాబాద్‌తోపాటు బోర్గాం(పి)లో బుధవారం ఆయన కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ప్రజాస్వామ్యం మనుగడ సాగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ఎంపీగా జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నాయకులు చిలుక సాయిలు, శివరాజు, అశోక్, రాజేందర్, లింగం, బోర్గాం మల్లేష్, యాదగిరి పాల్గొన్నారు.

పొలిటికల్ కార్నర్ ప్రచార పర్వం

గడపగడపకు బీఆర్‌ఎస్ ప్రచారం




నిజామాబాద్‌నాగారం: నగరంలోని 43వ డివిజన్‌లో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా అర్బన్ పార్లమెంట్ ఎన్నికల సమన్వయ కర్త, నుడా మాజీ చైర్మన్ చామకూర ప్రభాకర్‌రెడ్డి గడపగడపకు ఎన్నికల ప్రచారం చేశారు. ఎన్నికల్లో ప్రజలు బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు.



జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి, బ్రాహ్మణ్‌పల్లి గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నట్ట బోజన్న, మాదరి లత దేవరాజ్, అక్బర్‌ఖాన్, బైరి లక్ష్మణ్, క్రాంతి, ఇమ్మానియేల్, సత్యనారాయణ, గంగాధర్, ఎంపీటీసీలు తలారి మరియా సతీష్, పోతే రాజు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని రావుట్ల, తాళ్లరామడుగు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. నాయకులు బాజిరెడ్డి రమాకాంత్, శ్రీనివాస్, రాజేంధర్, తోట రాజన్న, గంగారెడ్డి, పిలిప్, మహేందర్, రాకేష్, భూపాల్ పాల్గొన్నారు.



నిజామాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని ఖానాపూర్ వీరభద్ర కాలనీ, మహ్మద్‌నగర్ కాలనీల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఒకటో డివిజన్ అధ్యక్షుడు సాయిలు. మోహన్, జగన్ యాదవ్, నవీన్, కోర్వ ప్రవీణ్, హరి, వినోద్, దిలీప్ తదితరులు ఉన్నారు.

జోరుగా బీజేపీ శ్రేణుల ప్రచారం




జక్రాన్‌పల్లి: మండలంలోని లక్ష్మాపూర్, నారాయణ్‌పేట్ గ్రామాల్లో బుధవారం బీజేపీ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఎంపీ అర్వింద్‌కు మద్దతుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారీ ప్రచారం చేస్తూ, మాట్లాడారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వుకు ఓటు వేసి అర్వింద్‌ను గెలిపించాలని కోరారు. శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌నాయక్, మూడ్ మోహన్‌నాయక్, కన్నెపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో ఎంపీ అర్వింద్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని వారు కోరారు. రామస్వామి, నక్క రాజేశ్వర్, రంజిత్‌రెడ్డి, సాయాగౌడ్, గోవింద్ బాబురావు, గోపి, నర్సయ్య, రవి, గోపి పాల్గొన్నారు.

'ఉపాధి' పథకాన్ని బీజేపీ నిర్వీర్యం చేస్తోంది



మోపాల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రపు సాయాగౌడ్ విమర్శించారు. మండలంలోని ముదక్‌పల్లి తండాలో బుధవారం ఉపాధిహామీ కూలీలతో పార్లమెంట్ ఎన్నికల విషయమై చర్చించారు. ఈసందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ.. 13న జరిగే ఎన్నికల్లో బీజేపీ, ఎన్‌డీఏ పక్షాలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. నాయకులు దండు గంగమల్లు, నాయకులు గంగారాం, ముస్తాబాద్ సాయిబాబా, గంగారాం, ఎల్లాగౌడ్, లక్ష్మీ, సావిత్రి, లక్ష్మీనర్సు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ఇందల్వాయి/సిరికొండ: ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి, ఎల్లారెడ్డిపల్లె, రంజిత్‌నాయక్ తండాల నుంచి పెద్ద సంఖ్యలు ప్రజలు, యువకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కలిగోట నర్సారెడ్డి, జేసీ బాలయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువా కప్పి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, గడీల రాములు, భానుచందర్, రమేష్‌రెడ్డి, లింబాద్రి, సంపత్, నవీన్ గౌడ్, వెంకట్‌రెడ్డి, కర్నం మోహన్, రాజు, సంతోష్‌రెడ్డి ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి పలువురు..

సిరికొండ: మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషణ్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాజన్న, రాజేందర్, గంగారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలోకి..



సిరికొండ: మండలంలోని రావుట్ల, నారాయణపల్లె గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఎంపీ ధర్మపురి అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరారు. లింబాగౌడ్, శేఖర్‌గౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, నక్క రాజేశ్వర్, రామస్వామి, సతీష్, గోపి, సాయాగౌడ్, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

ఖలీల్‌వాడి: న్యాయవాదుల అభివృద్ధి, సంక్షేమం, సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. నగరంలోని వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌లో బుధవారం కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 41ఏ మూలంగా కోర్టుకు ఉన్న అధికారాలను పోలీసులకు ధారాదత్తం చేయడంతో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి పార్లమెంటులో పోరాడుతానని అన్నారు. తాను జగిత్యాలలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న కాలంలోనే రాజకీయ జన్మకు అంకురార్పణ జరిగిందని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు న్యాయవాద సమాజం అండదండలతోనే రాజకీయ ప్రస్థానం కొనసాగుతున్నదని అన్నారు. నిజామాబాద్ జిల్లా జ్యుడిషియల్ అధికార పరిధిలోనికి పాత విద్యాశాఖ కార్యాలయం చెందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. మహేష్‌గౌడ్, పొన్నం అశోక్‌గౌడ్, మాజీమంత్రి మండవ వెంకటేశ్వరరావు, రాజేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎల్ గౌడ్, సాయరెడ్డి, యూనిస్‌ఖాన్ పాల్గొన్నారు.

దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని కాంగ్రెస్ కుట్ర

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



నగరంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, దేశానికి ఆ పార్టీ క్యాన్సర్ కన్నా ప్రమాదకరమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని 51వ డివిజన్‌లో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా బుధవారం ఆయన ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో బీజేపీ చేపట్టిన విప్లవాత్మక విజయాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, భవిష్యత్‌లో చేపట్టనున్న కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ నాయకత్వంలో పదేళ్లలో అనేక విప్లవాత్మక విజయాలు, సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. బీజేపీ, మోదీని గుండెల్లో పెట్టుకుని మూడోసారి ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇటలీ కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారాలు చేసుకుంటూ.. ఒక వర్గానికి కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. నాయకులు పోలీస్ శ్రీనివాస్, ఎల్‌ఎంఎల్ శ్రీనివాస్, రామడుగు భగత్, కులాచారి సంతోష్, అంబదాస్ రావు, పవన్ ముందాడ, శేఖర్ పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చని ఎంపీ అర్వింద్



సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్‌కుమార్

ఖలీల్‌వాడి: బీజేపీ అభ్యర్థి ఎంపీ అర్వింద్ జిల్లా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా, మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి 45ఏళ్లుగా నిత్యం ప్రజా సేవలో ఉండటంతోపాటు ఎటువంటి మచ్చ లేకుండా నిస్వార్థ నాయకుడిగా ఉన్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి విజయం కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఎంపీ అర్వింద్ రాజకీయ ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారన్నారు. ఎన్నికల్లో బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు రమేష్‌బాబు, పెద్ది వెంకట్ రాములు, సూర్జహాన్, వెంకటేష్, శంకర్‌గౌడ్, గంగాధర్, సుజాత, జంగం గంగాధర్, నన్నేసాబ్, గంగాధర్, కటారి రాములు, నర్సయ్య, అనసూయ, నాయక్‌వాడి శ్రీనివాస్, హైమద్, సూరి, కేశవేణు, రత్నాకర్ పాల్గొన్నారు.

బీజేపీ,కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలి



గౌతంనగర్‌లో ప్రచారం చేస్తున్న గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని 40వ డివిజన్ గౌతమ్‌నగర్‌లో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా గణేశ్‌గుప్తా మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటే ఢిల్లీలో సైతం ప్రశ్నించే గొంతు మనది అవుతుందన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల పేరుతో మోసపోయామని తెలుసుకొని మళ్లీ మార్పు రావాలి, బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలి అని కోరుకుంటున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రౌడీ రాజ్యం నడుస్తుందన్నారు. మేయర్ నీతుకిరణ్, మెతుకు శివకుమార్, ప్రభాకర్ రెడ్డి, సుజిత్‌సింగ్ ఠాగూర్, సత్యప్రకాష్, రవిచందర్, తర్కుల్ శ్రీను, గాండ్ల లింగం, గోవింద్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

'పాలిటెక్నిక్ శిక్షణ' ప్రారంభం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎస్‌ఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఇందూర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా సంఘ ప్రతినిధులు బుక్స్ పంపిణీ చేశారు. ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగనన్న, సభ్యులు రాజు సాగర్, దామ సునీల్, బాలకృష్ణ, దుర్గా దాస్, సాయికుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	71,000	వెండి (కిలో)	84,500
22 క్యారెట్స్	65,490	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	50
జిర్నిసుకాయ	30	60	గోజుగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	60	80
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	75	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

ఆధ్యాత్మికం

రేపటి నుంచి ఆలయ ద్వాదశ వార్షికోత్సవాలు

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలోగల శ్రీదేవీ, భూదేవీ సహిత వేంకటేశ్వరస్వామి ఆలయ సముదాయం ద్వాదశ వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి మంగళవారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు రావుల బ్రహ్మానందం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మశ్రీ వేలేటి పశుపతి శర్మ, బ్రహ్మశ్రీ ఉమామహేశ్వర శర్మ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-2	బాక్(తెలుగు)-10.40, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.45, 7.50, ప్రసన్న వదనం (తెలుగు)-7.30, 10.30
స్క్రీన్-3	బాక్ (తెలుగు) - 1.40, 4.35, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 1.35, 7.45, టిల్లు స్క్వేర్(తెలుగు) - 4.30 బాక్ (తెలుగు) - 10.40
స్క్రీన్-2	ది ఫల్ గై (ఇంగ్లీష్) - 11.00, 1.50, 7.20, 10.10, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు)-4.40
స్క్రీన్-3	ప్రసన్నవదనం (తెలుగు) - 1.10,4.15, 10.10, శబరి (తెలుగు)-7.20
స్క్రీన్-4	బాక్(తెలుగు)-1.10, మంజుమ్మల్‌బాయ్స్ (తెలుగు)- 4.20, 7.35, 10.30
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	బాక్ తెలుగు)
లలితామహల్	వకీల్‌సాబ్(తెలుగు)
విజయ్	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)